# VCLC


VISHNU CULTURAL AND LITERARY CLUB

2021-22

# HAR GHAR THIRANGA

BV RAJU CCOLLEGE

VISHNUPUR BHIMAVARAM



# B.V.RAJU COLLEGE

## VISHNUPUR BHIMAVARAM

## VISHNU CULTURAL AND LITERARY CLUB

VCLC 2021-22

**HAR GHAR THIRANGA**

13-08-2022

A BRIEF REPORT

Har GharTiranga` is a campaign under the aegis of Azadi Ka Amrit Mahotsavto encourage people to bring the Tiranga home and to hoist it to mark the 75thyear of India`s independence. The campaign ended on August 15. TheTri-colour flag is a symbol of pride for every Indian. It represents national integrity and signifies the hopes and aspirations of the Indian people. The HarGharTirangaabhiyan is initiated by the Government of India under the AzadiKa Amrit Mahotsav. The Har GharTiranga campaign will mark the 75 years of freedom that is 76th Independence Day of India 2022. PM Narendra Modi announced this campaign on 22 July 2022 (National Flag Day).To cherish and mark this big occasion, all the individuals of India are encouraged to hoist the National Flag in their homes from August 13, 2022, to August 15, 2022.

The Central Theme of the programme is to inspire every Indians to hoist the National Flag at their home and to invoke the feeling of patriotism in the hearts of the citizen and promote awareness about our National Flag.Also, to mark the celebrations under 'Har GharTiranga' campaign as a part of ongoing 'Azadi ka Amrut Mahotsav', the management of Sri Vishnu Educational Society and Dr BV Raju foundation observed HAR GHAR THIRANGA program with a great dedication by providing approximately 3500 flags to the students and staff and organised a rally from green meadows to BV Raju circle.

Rally went on actively by saying patriotic slogans and playing patriotic songs. All the participants handed a tricolour flag and a 500-meter-long flag also carried through the rally. At BV Raju circle cultural programs were organised. In this rally Hon'ble District collector Smt P Prasanthi, MLA of Bhimavaram constituency Sir Grandhi Srinivas, Municipal Commissioner Sri Sabbi Siva Rama Krishna, RDO Dasi Raju garu, Sri Vishnu Educational Society GM Sri J Prasada Raju garu, SVECW Vice principal Sri G Srinivasa Raju garu, BR Raju college Principal Dr.IR Krishnam Raju garu, vice principal Ch S V Satyanarayana garu, staff and students were actively participated.

Coordinator    ~~Vice~~-Principal    Principal

VISHNU
UNIVERSAL LEARNING

75
आज़ादी का
अमृत महोत्सव



LET'S SHOW UNITY IN DIVERSITY

BY FLYING A
#TIRANGA
IN OUR HOMES
(13TH - 15TH AUGUST 2022)

## Events schedule

FRIDAY
12 | 08 | 2022
09.00 AM-12.00 PM

- Gathering at Campus main gate at 9.00 am.
- A big rally of students holding national flags through Dr. B. V. Raju Marg
- Cultural events with the theme **"Har ghar thiranga"**

SRI VISHNU EDUCATIONAL SOCIETY :: BHIMAVARAM






VISHNU
UNIVERSAL LEARNING


TASTY JUNCTION


Dr. B.V.RAJU






SRI VISHNU EDUCATIONAL SOCIETY
&
Dr.B.V.RAJU FOUNDATION


SRI VISHNU EDUCATIONAL SOCIETY
&
Dr.B.V.RAJU FOUNDATION
I భీమవరం


VISHNU
12/08/22
आज़ादी का
अमृत महोत्सव



# త్రివర్ణ పతాకం రెపరెపలు

- భారీగా విష్ణు విద్యార్థుల ర్యాలీ
- వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడాలి
- కలెక్టర్ ప్రశాంతి
- ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి
- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**భీమవరం, ఆగస్టు 12 (ప్రభన్యూస్) :** ఎటుచూసినా త్రివర్ణ పతాకం రెపరెపలు, వేలాది జాతీయ జెండాలను చేతపట్టుకుని దేశభక్తిని గుండె నిండా నింపుకుని 'జైభారత్ మాతాకు జై' నినాదాలతో విష్ణు విద్యాసంస్థల విద్యార్థులు పట్టణంలో శుక్రవారం చేపట్టిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా విష్ణు విద్యా సంస్థల ఆధ్వర్యంలో వేలాదిగా విద్యార్థులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారు. భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ విద్యాసంస్థల నుంచి బీవీ రాజు సర్కిల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడాలని, ప్రజలంతా సమిష్టిగా, మత్యంగా ఉంటూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర షించాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు ర్తి చేసుకుంటున్న నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌ను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 1 నుండి 15వ తేదీ వరకు ప్రతిరోజు హర్ ఘర్ తిరంగాపై అవగాహన కలిగించేందుకు వివిధ వ్యాస, వక్తృత్వ, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు తదితర కార్యక్రమాలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనకు తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నేటి యువత నడచుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈనెల 13, 14, 15 తేదీల్లో ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల ద్వారా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి నేటితరం అందిపుచ్చుకుని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవం జరుపుకుందామని అన్నారు. దేశం కోసం పోరాడిన ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నారని, వారిలో మన జిల్లాతోపాటు మన భీమవరం ప్రాంతంవారు ఉన్నారని, వారి త్యాగాలను గుర్తు చేసుకుని మనం ముందుకు సాగాలని గ్రంధి శ్రీనివాస్ కోరారు. ర్యాలీ విష్ణు విద్యాసంస్థల నుంచి ప్రారంభమై బివి రాజు సర్కిల్ వరకు చేరుకుంది. ఈ ర్యాలీలో ఆర్డీవో దాసి రాజు, పురపాలక సంఘ కమిషనర్ ఎస్. శివరామకృష్ణ, తహసిల్దార్ వై. రవికుమార్, ఎంపిడిఓ జి. పద్మ, వైసీపీ నాయకులు పేరిచర్ల సత్యనారాయణరాజు, వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, విష్ణు కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది, పలు సేవా సంస్థలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



లో 10.4 మి.మీ. వర్షపాతం

# భీమవరం

• భీమవరం • ఉండి



వీరవాసరంలో 100 అడుగు...



ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తదితరులు

## మురిసిన త్రివర్ణం

భీమవరం పట్టణం, వీరవాసరం, న్యూస్‌టుడే:



సాంస్కృతిక ప్రదర్శన

ఉండి, న్యూస్‌టుడే:



భీమవరంలో...

## స్ఫూర్తి పతాక

తిరంగా.. మురిపింగా.. జాతీయ సమైక్యత, సమగ్రతను ప్రతిబింబించేలా.. దేశా... మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మువ్వన్నెల జెండా రెపరెపలతో హ... జాతీయ పతాక విశిష్టతను తెలిపేలా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, సాంస్కృ...



భీమవరం విష్ణు కళాశాలలో తిరంగా ర్యాలీ



నరసాపురంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు




వీరవాసరంలో సమైక్యతా ర...

# మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర్యం

• హోం మంత్రి తానేటి వనిత • తణుకులో జాతీయ జెండాతో ర్యాలీ



తణుకులో ర్యాలీలో పాల్గొన్న మంత్రులు వనిత, కారుమూరి, జెడ్పీ ఛైర్మన్ కవురు, కలెక్టర్ ప్రశాంతి



తణుకులో 1,500 మీటర్ల జెండాతో ప్రదర్శన

తణుకు అర్బన్: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు ఒడ్డిన దేశ నాయకుల స్ఫూర్తిగా ఆజాదీకా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. తణుకులో పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 1,500 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి వనిత హాజరై మాట్లాడారు. ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే స్వాతంత్ర్యం అని అన్నారు. కులమతాలకు అతీతంగా భారతీయులం అనే నినాదాన్ని అలవర్చుకోవాలని కోరారు. దేశ నాయకుల స్ఫూర్తిని బాలబాలికలు మనసులో నింపాలనే ఉద్దేశంతో ప్రతిష్ఠాత్మకంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి కారుమూరి అన్నారు. దేశనాయకుల త్యాగఫలమే స్వరాజ్యమని అన్నారు. తణుకులో నిర్వహించిన ఈ కార్యక్రమం చరిత్రలో నిలుస్తుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. తణుకులోని దండిమార్చ్ విగ్రహాలు స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపుతున్నాయన్నారు.

**అట్టహాసంగా..**

వైజంక్షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాష్ట్రపతి రోడ్డు నుంచి మున్సిపల్ కార్యాలయం, రాయల్ టాకీస్ మీదుగా ఎన్టీఆర్ పార్కు వరకు సాగింది. దారి పొడవునా చిన్నారుల నృత్యప్రదర్శనలు, పలువురు దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పట్టణంలో జరిగిన ఈ ర్యాలీ చరిత్ర సృష్టించింది. సుమారు 15 వేల మంది విద్యార్థులు, యువత, ప్రజల చేతుల మీదుగా జాతీయ పతాకం రెపరెపలాడింది. ర్యాలీ పొడవునా మహిళలు, యువకులు చేతుల్లో జెండాలు పట్టుకుని సమైక్యభావం తెలిపారు. జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ అన్సారి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల అధ్యక్షులు పోతేపల్లి వెంకట ప్రసాద్, బుద్దరాజు సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, ఎంపీపీ రుద్రా ధనరాజు, మున్సిపల్ కమిషనర్ జి.స్వజన, తహసీల్దార్ డీవీఎస్ఎస్ ప్రసాద్, సీఐలు ముత్యాల సత్యనారాయణ, సీహెచ్ ఆంజనేయులు, ఎస్సైలు ఎం.రవి, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


# విద్యు...

• విపత్తులను ఎదుర్కో... విద్యుత్ శాఖ సిద్ధం
• యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణకు ఏర్పా...
• అందుబాటులో 615...
• 33 ట్రాక్టర్లు, 27 క్రే... 7 పొక్లెయిన్లు, 11 జన...

ఏలూరు (అర్బన్): ...

**సర్వ సన్నద్ధంగా...**

# ఘన కీర్తి.. పతాక స్ఫూర్తి



**భీమవరం పట్టణం, తణుకు, న్యూస్‌టుడే:** ఎటుచూసినా జాతీయ సమైక్యత నింపే ప్రదర్శనలతో దేశభక్తిని చాటుతూ యువత ముందడుగు వేస్తున్నారు. అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ, వారి ఉద్యమ ప్రస్థానాన్ని పదిమందికి చెబుతూ అందరిలో స్ఫూర్తి నింపుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాలయాల్లో నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడుతున్నాయి. మువ్వన్నెల జెండాలతో నిర్వహిస్తున్న ప్రదర్శనలతో రహదారులు కళకళలాడుతున్నాయి.





భీమవరంలో యువత ప్రదర్శన



తణుకు: ర్యాలీలో పాల్గొన్న మంత్రులు కారుమూరి, తానేటి, కలెక్టర్ ప్రశాంతి, జిల్లా పరిషత్ ఛైర్మన్ కవురు తదితరులు

- భీమవరంలో శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బీవీరాజు మార్గ్ నుంచి బైపాస్‌రోడ్డు కూడలి వరకు వేలాది విద్యార్థులు జాతీయజెండాలు చేతబూని ప్రదర్శనలో పాల్గొన్నారు.
- తణుకులో భారీ జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు కారుమూరి వెంకటనాగేశ్వరరావు, తానేటి వనిత, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కవురు శ్రీనివాస్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ యు.రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్
వారిచే భీమవరంలో
Apollo HOSPITALS

# దేశ సమైక్యతను చాటి చెప్పాలి

**భీమవరంలో 150 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ**



జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: దేశ సమైక్యత, సమగ్రతను చాటి చెప్పేలా ప్రతి ఒక్కరిలో జాతీయ భావన కలగాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. భీమవరంలో శ్రీ విష్ణు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో శుక్రవారం 150 మీటర్ల జాతీయ జెండా ర్యాలీని కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడాలని, ప్రజలంతా సమష్టిగా ఐకమత్యంగా ఉంటూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆగస్టు 1 నుంచి 15 వరకు ప్రతి రోజు హర్ ఘర్ తిరంగాపై అవగాహన కలిగించేందుకు వివిధ వ్యాస, వక్తృత్వ, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 13, 14, 15లలో ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుకోవాలన్నారు. శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్య్ర ఉద్యమ స్ఫూర్తి నేటి తరం అందిపుచ్చుకుని స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుందామన్నారు. భీమవరం రెండో బార్డోలీగా జాతిపిత మహాత్మాగాంధీ ఆనాడు ప్రకటించారని అది మనందరికి ఎంతో గర్వకారణం అని చెప్పారు. దేశానికి అల్లూరిని పరిచయం చేసేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమవరం విచ్చేసి అల్లూరి 125 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారని గుర్తు చేశారు. అనంతరం విష్ణు సంస్థల నుంచి వేలాది మంది విద్యార్థులతో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆర్డీవో దాసి రాజు, పురపాలక సంఘం కమిషనర్ యస్.శివరామకృష్ణ, తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీవో జి.పద్మ, వివిధ శాఖాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిగ్మా తెలుగు
WWW.SIGMATELUGU.IN
WWW.SIGMATELUGU.IN
NO:1 UPDATE NEWS IN WEST GODAVARI
/sigmatelugu prasad /sigmatelugu@gmail.com

NEWS

# భీమవరంలో విష్ణు విద్యార్థుల అపూర్వ తిరంగా ర్యాలీ.. బీవి రాజు మార్గ్ అంత మువ్వనేల జెండాలే..

By sigmatelugu@gmail.com



**సిగ్మాతెలుగు డాట్ న్యూస్:** ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా, శ్రీ విష్ణు విద్యా సంస్థలు అధ్వర్యంలో నేడు,శుక్రవారం ఉదయం విష్ణు క్యాంపస్ నుండి బి.వి. రాజు సర్కిల్ వరకు సుమారు 3000 వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో మువ్వన్నెల జెండాలతో నిర్వహించిన **ర్యాలీ తో బివి రాజు మార్గ్ 2 కిమీ మేర ఒక అపూర్వ దేశభక్తి తో యువ ప్రభంజనం** కనపడింది. విష్ణు కాలేజీ ఆవరణలో దేశంలోని విభిన్న సంస్కృతులు మేళవింపులతో , వేషభాషలతో విష్ణు కాలజీ సర్కిల్ వద్ద వేదిక వద్ద దేశ భక్తి గీతాలు, ఫ్లాష్ మాబ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి, స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ..మన స్వతంత్ర సంగ్రామం లో అసువులు బాసిన వీరుల త్యాగాలు, అప్పటి తమ రచనలతో, పోరాట స్ఫూర్తి తో భారత జాతిని ఇప్పటికి చైతన్య పరుస్తున్న దేశభక్తి పరాయణులు గురించి విద్యార్థులకు వివరించి.. ఆ మహామహుల స్ఫూర్తితో **ఈ 75 ఏళ్ల స్వతంత్ర భారతాన్ని మీ విద్యార్థులు ,యువతే మరింత అభివృద్ధి పథంలో తీసుకోని వెళ్లాలని, మన ప్రజాస్వామ్యాన్ని, ప్రజా హక్కులను కాపాడాలని** ప్రసంగించి, జాతీయ జెండాలను రెపరెపలాడించి ర్యాలీలో పాలొని విద్యార్థులను ఉత్సహ పరిచారు. మూడు రంగుల వందలాది గ్యాస్ బెలూన్లను ఆకాశంలోకి వదిలారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, మునిసిపల్ అధికారులు, విష్ణు విద్య సంస్థల అధ్యాపక , నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

